

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 2-3-2026 పేజీ :12




# నిర్మల్ మున్సిపాలిటీలో ఇష్టారాజ్యం

నిర్మల్ బల్దియాలో ఇటీవల కా లంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటు న్నాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. భూ కబ్జాలు రోడ్ల అక్రమాలు తదితర అక్ర మాలు ఎన్నో జరిగాయి. వాటి ని పట్టించుకునేనాథుడే కరు వయ్యాడు. కొత్త పాలకవర్గం పై స్థానిక ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నిర్మల్ ము న్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెడుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నా రు. దీర్ఘ కాలంగా బల్దియాల కు పాలక వర్గాలు లేకపోవడం వల్ల ఇంత కాలం సిబ్బంది ఆ డిందే ఆట పాడిందే పాటగా మారింది.

### అక్రమ కట్టడాలు పై దృష్టి సా రించని నూతన పాలక వర్గం

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- గృహ నిర్మాణాల పేరుతో వ్యా పార సముదాయాలు
- ఫిర్యాదులు చేసినా మామూ (ళ్లు)లుగా తీసుకుంటున్న సిబ్బంది
- లక్షలాది రూపాయలు ఆదా యం కోల్పోతున్న మున్సిపా లిటీ

11

## అధికారులను బురిడీ కొట్టించిన ఇసుక మాఫియా

- రోడ్డుపైనే ఇసుక డంపు చేసి పరారైన డ్రైవర్లు
- రోడ్డుపై ఇసుక ఉండటంతో ఇబ్బందులు పడ్డ వాహనదారులు



10

## పుష్కరాలకు అత్యంత పవిత్రమైన ఉత్తర వాహిని

- ఖానాపూర్ గోదావరి నదికి సౌకర్యాలు కల్పించాలి
- పరివాహక ప్రాంత శిథిల ఆలయాలను పట్టించుకోవాలి
- కొత్త పుష్కర ఘాట్లు, టాయిలెట్లు వస్త్రాలు మార్చుకునే ప్రత్యేక గదుల నిర్మాణం చెపట్టాలి
- ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ కు వినతి

11

# మంచిర్యాలలో వైద్య రంగానికి మైలురాయి

టీజీఎంసీ ఆధ్వర్యంలో సీపీడీ 2026 విజయవంతం




**మంచిర్యాల, మార్చి 1 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ ) ఆధ్వర్యంలో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఏ ) మరియు హెల్త్ ర్ఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హ్రుడా ) సంయుక్తంగా నిర్వహించిన కంటిన్యూయింగ్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ (సీపీడీ )2026 కార్యక్రమం మంచిర్యాల నగరంలోని శుభం కన్వెన్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మండలి సభ్యులు హాజరయ్యారు. సుమారు 300 మందికి పైగా వైద్యులు ప్రతినిధులు, ఫ్యాకల్టీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంతర్జాతీయ ఖ్యాతి గల ప్రముఖ వక్తలు వివిధ వైద్య విభాగాలకు చెందిన వైద్యులకు తాజా వైద్య విజ్ఞానం, ఆధునిక చికిత్సా విధానాలు, నైపుణ్యాలపై విశదంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీజీఎంసీ సభ్యులు, జిల్లా వైద్యాధికారి (ది ఎం ఎచ్ ఓ ), ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు పాల్గొని క్వాకరీ (అనధికార వైద్యం), అనైతిక వైద్య విధానాలు, ప్రొఫెషనల్ మిస్‌కండక్ట్ను అరికట్టే మార్గాలపై లోతైన చర్చలు జరిపారు. ఆన్‌లైన్ సీపీడీ క్రెడిట్లకు శ్రీకారం తెలంగాణలో తొలిసారిగా ఆన్‌లైన్ సీపీడీ క్రెడిట్ పాయింట్ల ప్రారంభం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వైద్య రంగంలో ఒక కీలక మైలురాయిగా గుర్తింపు పొందింది. టీజీఎంసీ సభ్యులైన డా. యెగ్గన శ్రీనివాస్, చైర్మన్ డా. కె. మహేష్ మాట్లాడుతూ, క్వాకరీపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, వైద్య వృత్తిలో నైతిక విలువలు, రోగుల హక్కుల పరిరక్షణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వైద్య వృత్తిలో నైపుణ్యం, బాధ్యత, పారదర్శకత మరింత బలపడతాయని వారు తెలిపారు. ఈ సమావేశంలో టీజీఎంసీ వైస్ చైర్మన్ డా. కిరణ్ కుమార్, సభ్యులు డా. సన్నీ డేవిస్, డా. రాజ్ కుమార్, డా. శ్రీనివాస్ గూడగని, ఐ ఎం ఏ అధ్యక్షుడు రవి ప్రసాద్, కార్యదర్శి డా. అనిల్, ఖజానాదారు డా. సంతోష్ తో పాటు పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ రిపోర్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించం




**మంచిర్యాల, 1, మార్చి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన విద్యా కమిషన్ రిపోర్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర సహాధ్యక్షులు బండి రమేష్ స్పష్టం చేశారు. ఆదివారం తపస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ విద్యా కమిషన్ రిపోర్ట్ పూర్తిగా అసంబద్ధమైనదని, హేతుబద్ధత లేని అంశాలతో నిండిపోయిందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటివరకు వచ్చిన అన్ని విద్యా కమిషన్ రిపోర్ట్‌లు మాతృభాషలో విద్యాబోధనకు ప్రాధాన్యత ఇచ్చాయని గుర్తు చేశారు. కానీ తాజా కమిషన్ రిపోర్ట్ విదేశీ భావజాలాన్ని ప్రోత్సహించేలా ఆంగ్ల మాధ్యమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ రిపోర్ట్ అమలుతో విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా ఒక కిలోమీటర్ పరిధిలో పాఠశాల అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే బదిలీలు అవసరం లేదని, ఉపాధ్యాయులు ఒకే చోట పనిచేయాలని సూచించడం ద్వారా ఉపాధ్యాయుల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఉపాధ్యాయుల జీతాలు అధికంగా ఉన్నాయని వ్యాఖ్యానిస్తూ, అదే సమయంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ బిల్లులు వంటి కీలక అంశాలపై కమిషన్ మౌనం వహించడాన్ని తప్పుబట్టారు. మహనీయుల ఫోటోలను తొలగించాలన్న సూచన, నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలన్న విషయాన్ని స్పష్టంగా పేర్కొనకపోవడం, ప్రైవేటుకాంట్రాక్ట్ విధానాలను ప్రోత్సహించేలా కమిషన్ సిఫారసులు ఉండటం అత్యంత ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. ఈ విద్యా కమిషన్ రిపోర్ట్‌ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపాలని బండి రమేష్ కోరారు.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.

**జన్నారం,మార్చ్1(ప్రజాజ్యోతి):** మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన జవాన్ గోనె ప్రభాకర్ 16 సంవత్సరాలు భారతదేశానికి సేవలు అందించి రిటైర్డ్ అయి స్వగ్రామానికి వస్తున్న ఆయనకు గ్రామస్తులు,మండల వాసులు, అంబేద్కర్ సంఘం నాయకులు, దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు.మండల కేంద్రంలోని ధర్మారం చౌరస్తా నుండి రోటిగూడ గ్రామం వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.పదవీ విరమణ చేసి స్వగ్రామానికి తిరిగి వచ్చిన భారత జవాన్ గోనె ప్రభాకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా 16 సంవత్సరాలు భారతదేశానికి సేవలందించిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ గోనె ప్రభాకర్ ను ఆయన కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.





# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి....

**జన్నారం,మార్చ్1(ప్రజాజ్యోతి):** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుగ్గులావత్ సంగీతా రవి నాయక్, వైద్య శిబిరం నిర్వాహకులు చిందం చంద్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో కరీంనగర్ సన్ రైజ్ హాస్పిటల్, యజమాని నూతి వెంకటేష్, చందు సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలకు డాక్టర్ రమణి, డాక్టర్ దేవా శ్రీను ఆధ్వర్యంలో 152 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. సమస్య తీవ్రంగా ఉన్న వారిని గుర్తించి కరీంనగర్ ఆసుపత్రికి వస్తే వారికి ఉచితంగా చికిత్సలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జాడి గంగాధర్, తిమ్మాపూర్ ఉపసర్పంచి వేముల నాగేష్, డైరెక్టర్ ప్రదీప్ నాయకులు జునుగురి మల్లయ్య, చిందం శ్రీనివాస్, దేవ రాజమౌళి వార్డు సభ్యులు బోర్లకుంట శివశంకర్, చిందం స్వప్న, పెరుగు కృష్ణవేణి, అజ్మీరా దేవిక, డాక్టర్ మల్లేష్ గోవింద నాయక్ , ప్రోగ్రాం మేనేజర్ కొంతం రాజశేఖర్, కోఆర్డినేటర్ సతీష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు...

# ఫిజికల్ సైన్స్ రాష్ట్రస్థాయి టాలెంట్ పరీక్షలో కిష్టాపూర్ విద్యార్థి ప్రతిభ.

**జన్నారం,మార్చ్1(ప్రజాజ్యోతి):** ఇటీవల నిర్వహించిన ఫిజికల్ సైన్స్ రాష్ట్రస్థాయి టాలెంట్ పరీక్షల్లో జన్నారం మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని అనన్య రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిందని, విద్యార్థిని అనన్య గైడ్ టీచర్ రమేష్ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ చేతుల మీదుగా మెమెంటో తో పాటు సర్టిఫికెట్ మరియు ప్రైజ్ మనీ అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు. ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని అనన్య ను శనివారం రోజున పాఠశాలలో జరిగిన జాతీయస్థాయి సైన్స్ దినోత్సవ వేడుకలలో జన్నారం ఫారెస్ట్ డివిజన్ అధికారి రామ్మోహన్ మరియు ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన పట్ల అనన్యను మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి మంగ పాఠశాల ఉపాధ్యాయులు జాడి మురళి, దాముక కమలాకర్, గోవర్ధన చారి, గుండి నరహరి శర్మ ,వావిలాల వాసు, బుచ్చి లింగయ్య, ప్రకాష్, నాగేష్, మణెమ్మ ,జ్యోతిశీల, అశోక్, కాంతయ్య, శ్రీనివాస్, రజిత రాణి, సుస్మిత,అజీమ్,స్వప్న తదితరులు అభినందించారు.



# ప్రతి డివిజన్ తమ ఇల్లు అన్న భావనతో పనిచేయాలి

- ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం
- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, 1 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో పనిచేస్తున్న అధికారులు ప్రతి డివిజన్‌ను తమ స్వంత ఇల్లు అన్న భావనతో తీసుకొని బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, డివిజన్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్ల నిర్వహణ తదితర సేవలు సక్రమంగా అందేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రతి డివిజన్‌లో సమస్యలు తలెత్తకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ వర్కర్లకు అవసరమైన పరికరాలు, యూనిఫాంలు వెంటనే అందజేయాలని కార్పొరేషన్ కమిషనర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్, వివిధ శాఖల అధికారులు, డివిజన్ ఆఫీసర్లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అధికారులు నగరంలోని 60 డివిజన్లకు సంబంధించిన శానిటేషన్ స్థితిగతులపై సమగ్ర వివరాలు అందించారు. ప్రతి డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి సేవలను మరింత సమర్థంగా వినియోగించుకొని రోజువారీ పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ జి. అశోక్, మునిసిపల్ కార్పొరేషన్ మేనేజర్ కరుణాకర్ , రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజేందర్, శానిటరీ సూపర్వైజర్ కుమారస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ సిఫారసులు సవరించాలి..

**జన్నారం,మార్చ్ 1(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక విద్యా కమిషన్ సిఫారసులను సవరించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు విద్యా కమిషన్ ను డిమాండ్ చేశారు.ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ సిఫారసులు ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉన్నాయని, ముఖ్యంగా జీతభత్యాల గురించి ప్రస్తావించడం చాలా దారుణమైన విషయమని అన్నారు. ఇరవై సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి తన యొక్క చివరాకరి నేల జీతం లక్ష యాభై వేలు ఉండటంలో తప్పేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కమిషన్ ఉపాధ్యాయ ఉద్యోగుల వేతనాలనే చూస్తుంది కానీ వారు అంకితభావంతో ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం యొక్క అభివృద్ధిలో భాగమనే విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యాశాఖలోని ఉపాధ్యాయులు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా వేతన జీవులుగానే రిటైర్డ్ అయ్యే వరకు ఉంటున్నారని రిటైర్డ్ అయిన తర్వాత కుటుంబ బాధ్యతలు వారి యొక్క 30 సంవత్సరాల ఆస్తి చూసుకుంటే ఎంతుంటుందో ఒకసారి ఆలోచించాలని, ఈ విధంగా ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సిఫార్సులు చేయడం సరికాదని వేరే డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఇప్పుడిప్పుడే ఉద్యోగస్తుల యొక్క వేతనాలు పెరుగుతున్నాయి. గత 25 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పుడు వారి యొక్క వేతనాలు ఏ విధంగా ఉండే పెరిగిన ధరల కానుగుణంగా ఒక ఉద్యోగి రిటైర్డ్ అయ్యే నాటికి వారి కుటుంబ పోషణ వారి యొక్క పిల్లల చదువులకయ్యే ఖర్చు ఈ రోజులలో లక్షలలో ఉంటుందని అన్నారు. ఏదేమైనా విద్యాభివృద్ధికి పాఠశాలల అభివృద్ధికి మౌ ళిక వసతుల కల్పనకు ప్రతి పాఠశాలలో కంప్యూటర్లు, విద్యార్థులకు పూర్తిస్థాయి మౌలిక వసతులు, పూర్తి స్థాయి కార్పొరేట్ స్థాయిలో అన్ని హంగులు కల్పించేలా పాఠశాల అభివృద్ధి గురించి సిఫార్సులు చేయాలి కానీ, ఉపాధ్యాయుల వ్యక్తిగతగా వారిని కించపరిచే విధంగా అవమానపరిచే విధంగా ఉండరాదని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్, రాష్ట్ర నాయకులు బాదావత్ ప్రకాష్ నాయక్, రాములు నాయక్ పేర్కొన్నారు. అదేవిధంగా వెంటనే ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించాలని పిఆర్సిని విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.





## మంచిర్యాల 58వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బొట్ల అనితసత్యం కు ఘన సన్మానం

**మంచిర్యాల, 1, మార్చి ( ప్రజా జ్యోతి :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 58వ డివిజన్ నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ప్రజల ఆదరాభిమానాలతో అత్యధిక మెజారిటీతో కార్పొరేటర్‌గా గెలుపొందిన సామాజిక ఉద్యమ కారుడు, బీసీ సంఘాల నాయకుడు, ఆర్ఎంపీ డాక్టర్‌గా డివిజన్ ప్రజలకు రాత్రింబవళ్లు వైద్య సేవలు అందించిన పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు శ్రీమతి అండ్ బొట్ల అనితసత్యం ను ఆదివారం ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని కార్పొరేటర్‌గా గెలుపొందిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొట్ల సతన్న, బొట్ల అనితసత్యం భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలకు అధిరోహించాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు చిందం మొగిలి తదితరులు పాల్గొన్నారు.ు

## రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్పొరేటర్లకు ఘన సన్మానం



**మంచిర్యాల,1, మార్చి,( ప్రజా జ్యోతి ):** రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన 51వ, 52వ డివిజన్ కార్పొరేటర్లు స్వప్నా- శ్రీనివాస్ నీలి అలాగే స్రవంతి -రవికిషోర్ రావు లకు సాదర ఆహ్వానం పలికి ఘనంగా, ఆత్మీయంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాముని చెరువు కట్టపై నెలకొన్న పలు సమస్యలను కార్పొరేటర్ల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమస్యలను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు కొక్కిరాల సురేఖ ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసి, అభివృద్ధి చర్యలు చేపడతామని ఈ సందర్భంగా కార్పొరేటర్లు హామీ ఇచ్చారు. వారి సహృదయ స్పందనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, కార్యక్రమానికి హాజరైన వాకర్స్ మిత్రులు, పెద్దలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయాన్ని మంచిర్యాల రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు



# మాదంశెట్టి సత్యనారాయణ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానానికి ఘన సన్మానం





**మంచిర్యాల, 1, మార్చి( ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ కార్పొరేటర్ మాదంశెట్టి సత్యనారాయణ 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా కృతజ్ఞత సభ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా 59వ డివిజన్ కార్పొరేటర్ మాదంశెట్టి సత్యనారాయణ గారిని ఆయన సతీమణి రమాదేవితో కలిసి అతిథులు శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సురేఖ దంపతులను కార్పొరేటర్ మాదంశెట్టి సత్యనారాయణ గారు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్న మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ మంగీలాల్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఘన సన్మానం

**అన్ని డలి అభివృద్ధికి కృషి చేస్తాను మేయర్ ధర్ని మధుకర్**

**మంచిర్యాల, మార్చి 1 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణం సూర్య నగర్‌లో, సూర్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సూర్య నగర్‌లోని రైసింగ్ సన్ ప్లే అండ్ హై స్కూల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో, సూర్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా,38వ డివిజన్ కార్పొరేటర్ పూదరి విజయ రాణి తిరుపతి, 39వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్,23వ డివిజన్ కార్పొరేటర్ కర్రు శంకర్, 56వ డివిజన్ కార్పొరేటర్ నల్ల శంకర్,సూర్య నగర్‌లోనే నివాసముంటున్న 3వ డివిజన్ కార్పొరేటర్ పత్తి ప్రకృతి వెంకటేష్ వీరందరినీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్



పరిధిలోని అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధిని తన బాధ్యతగా తీసుకుంటానని, అలాగే సూర్య నగర్ ప్రజల కోరిక మేరకు ప్రాంతంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో సూర్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మియాపురం వీరాచారి, ఆకుల దిలీప్, చిట్ల లక్ష్మీనారాయణ, బొమ్మకంటి కృష్ణ, పత్తిపాక అజయ్ కుమార్, చంద్రమోగిలి ఆడెపు, వెంకట్ రెడ్డి పి, కటకం మల్లయ్య, ఆకుల పోశం, కొప్పుల లచ్చన్న, చుంచు రాజమౌళి, బోనాల శ్రీను, బొడ్డు రాజయ్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక సూర్య నగర్ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా బోనాలు

**బోథ్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కౌఠబి గ్రామంలోని పోచమ్మ బోనాల పండుగను రెడ్డి మహిళలు రెడ్డి సంఘం లో ఘనం గా నిర్వహించారు. భారీ సంఖ్యలో మహిళలు సంప్రదాయ బోనం నెత్తిన ఎత్తుకొని పోచమ్మ ఆలయా నికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పిం చారు. భక్తిశ్రద్ధలతో మహిళలు సంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. పాడి పం టలు సమృద్ధిగా పండాలని, వర్షాలు సమృ ద్ధిగా కురవాలని మొక్కుకున్నారు.





# పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో వెలమ సంక్షేమ మండలి సమావేశం

**మంచిర్యాల, 1, మార్చి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, కాలేజీ రోడ్డులో ఉన్న పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. 202526 సంవత్సరానికి సంబంధించిన అంశాలపై ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలమ సమాజానికి సంబంధించిన పలు సమస్యలు, అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, వెలమ సమాజ అభివృద్ధికి అన్ని విధాలా తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల వెలమ సంక్షేమ మండలి కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో సమాజ సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# నూతన మోటర్ ఏర్పాటు

**జైపూర్ మార్చి 1 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని వేలాల గ్రామపంచాయతీ పరిధిలోని 6వ వార్డ్‌లో ఉన్న బోర్వెల్‌కు నూతన మోటార్‌ను శనివారం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డేగ స్వప్న నగేష్, ఉప సర్పంచ్ సుందిళ్ల రాజలింగు, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బోర్వెల్ మోటార్ తరచూ పనిచేయక ఇబ్బందులు ఎదురవుతుండటంతో గ్రామస్థులు కోరడంతో కొత్త మోటార్ బిగించినట్లు తెలిపారు. నూతన మోటార్ ఏర్పాటు చేయడంతో 6వ వార్డ్ ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం మరిన్ని చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.



# రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్య సాధనకు సింగరేణి ఉద్యోగులు కృషి చేయాలి

**మంచిర్యాల, 1, మార్చి( ప్రజా జ్యోతి ):** వంద శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలంటే గనుల్లో పనిచేసే సింగరేణి ఉద్యోగులు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శ్రీరాంపూర్ ఏరియాలో ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను జిఎం వివరించారు. ఫిబ్రవరి నెలకు నిర్దేశించిన 5 లక్షల 40 వేల 700 టన్నుల లక్ష్యానికి గాను 1 లక్ష 87 వేల 955 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు తెలిపారు. ఎస్ఆర్పి -1, ఆర్కే న్యూటెక్ గనులు 100 శాతాన్ని లక్ష్యాన్ని సాధించాయనున్నారు. ఆర్కే -5, ఎస్ఆర్పి -3, 3ఏ, ఐ ఎ-1ఎ గనులు ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి సాధించాయన్నారు. కార్మికుల సహకారంతో అధికారులు, సిబ్బంది సమన్వయంగా పనిచేస్తే ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించవచ్చని సూచించారు. గనుల్లో పని చేసే ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఉత్పత్తి పెంపుతో పాటు రక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. స్టీల్ ప్లాంట్‌కు బొగ్గు తోలగింపులో అంతరాయం ఏర్పడటంతో ఉత్పత్తి కొంత వెనుకబడిందని స్పష్టం చేశారు. సంస్థ ఉన్నతి




కోసం ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని కోరారు. ఏరియాలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను టీమ్‌వర్క్‌తో విజయవంతం చేయాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో కారుణ్య నియామకాల కింద మెడికల్ ఇన్వాలిడేషన్ పొందిన ఉద్యోగుల వారసులకు 3 వేల 828 ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే 277 మందికి ఎస్ఎల్పి,, 21 మందికి ఎంఎంసీ చెల్లింపులు పూర్తి చేసినట్లు చెప్పారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఈ పి ఆర్ ఎం ఎస్ పథకం ద్వారా 9 వేల 737 మెడికల్ కార్డులను అందజేశామని వెల్లడించారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ పెద్దపీట వేస్తోందని పునరుద్ఘాటించారు. గనుల నిర్వహణలో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆధునిక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

# సమాజ మార్పు కొరకే సహ చట్టాన్ని ఉపయోగించాలి

**కేరమేరి మార్చ్ 01 ప్రజా జ్యోతి :** సమాచార హక్కు రక్షణ చట్టం2005 సొసైటీ సమావేశం వంగరి ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యం.సి.ఆర్.హెచ్.ఆర్డి ట్రైనర్ అష్రఫ్, సహ రక్షణ చట్టం2005 సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని సమాజంలోని రుగ్మతలను తొలగించేందుకు, సమాజ మార్పు సాధించేందుకు సమర్థవంతంగా వినియోగించాలన్నారు. కొంతమంది ప్రజా సమాచార అధికారులు దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అలసత్వం విడిచి, చట్టబద్ధంగా నిర్ణీత గడువులో సమాచారం అందించాలని సూచించారు. సమాచార హక్కు చట్టం సామాన్యుని వజ్రాయుధ ధమని, ఈ చట్టం ద్వారానే పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమవుతుందని



పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగంపై వివరాలు తెలుసుకోవడం సమాచార హక్కు చట్టం ద్వారానే సాధ్యమని తెలిపారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన గొప్ప హక్కుల్లో ఇది ఒకటని చెప్పారు. అదే సమయంలో ఈ చట్టాన్ని ఎవరూ దుర్వినియోగం చేయకూడదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సమాచార హక్కు రక్షణ చట్టం2005 సొసైటీ సభ్యులు రామ్మెంకి కృష్ణ, రాజలింగు, కిరణ్, కిషోర్,తిరుపతి రవిదాస్, శ్రీనివాస్, నాగేష్ పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి 1999-2000. బ్యాచ్ 30వేల నగదు ఆర్థిక సహాయం

**ఖానాపూర్ మార్చ్ 1( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 1999 -2000 సంవత్సరం వరకు చదువుకున్న విద్యార్థుల ఆధ్వర్యంలో వారితో కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు నజీముద్దీన్ రెండు కిడ్నీలు ఫెయిల్ అయి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కులమతాలకు అతీతంగా మిత్రులు ఏకమై రూ,, 30 వేలు నగదు 50 కేజీల బియ్యం ఆదివారం నజీముద్దీన్ స్వగ్రామమైన మండలంలోని దిలావర్పూర్ గ్రామానికి వెళ్లి అందచేసి తమ ఉదారతను చాటుకున్నారు ఈ కార్యక్రమంలో బ్యాచ్ మిత్ర బృందం జన్నారపు శంకర్,వేల్పుల నవీన్ కుమార్,బుర్ర రమేష్ గౌడ్,ఎనగందుల నరేష్,లోకిని జూన్ కుమార్,సట్ల శశిధర్ గట్ల రవికుమార్, అజార్, కత్తి మహేందర్, రాసమల్ల భద్రయ్య, కటకం సంతోష్, ఆకుల రవికుమార్ గడ్డి గణేష్,గడ్డి నరేష్,దాత్రిక లక్ష్మణ్ దిలావర్పూర్ గ్రామ ఉపసర్పంచ్ ఒరగంటి రాజేశ్వర్ గ్రామస్తులు గుగ్గిళ్ళ సంతోష్ గౌడ్,గుగ్గిళ్ళ. రాజేశ్వర్ గౌడ్ ,కమర్ తదితరులు పాల్గొన్నారు. మిత్రుల సహాయంతో బాధితుడు సంతోషం వ్యక్తం చేశారు





# అమరవీరుల త్యాగఫలమే ఎస్సీ వర్గీకరణ

**దండేపల్లి, మార్చి 1(ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగారపు మురళీకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మురళీ కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సాగిన అలుపెరుగని పోరాటం వల్లే నేడు ఎస్సీ వర్గీకరణ ఫలం సాకారమైందని కొనియాడారుఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ఎంఎస్పీ మండల ఇన్‌ఛార్జ్ తగరపు సత్యం మాదిగ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా కో-కన్వీనర్ కొల్లూరి రవికుమార్ మాదిగ, సీనియర్ నాయకులు కొల్లూరి రమేష్ మాదిగ, ముల్కల్ల వినోద్ మాదిగ, బొనగిరి అనిల్, ముల్కళ్ళ యశ్వంత్, అజయ్ మాదిగ, బొమ్మెన పవన్ మాదిగ, జితేందర్, మారుతి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# 3న గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం మూసివేత

**-చంద్రగ్రహణం సందర్భంగా నిర్ణయం**

**-4వ తేదీ ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం**

**దండేపల్లి, మార్చి 1(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గ్రామంలో వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవాలయాన్ని ఈ నెల 3వ తేదీన మూసివేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 3న చంద్రగ్రహణం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.మార్చి 3న ఉదయం ప్రాతఃకాల పూజలు ముగించుకుని, 6:30 గంటలకు ఆలయ ద్వారాలను మూసివేస్తారు. పౌర్ణమి రోజున చంద్రగ్రహణం ఉన్నందున ఆ రోజు స్వామివారి వ్రతాలు నిర్వహించబడవు.మార్చి 4న: ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ, ప్రాతఃకాల పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 8 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తారని భక్తులు ఈ మార్పును గమనించి సహకరించాలని ఆలయ అధికారులు కోరారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి: కూటికెల ఆనంద్ రావు

**సిఐటియు మండల కన్వీనర్**

**కేరమెరి , ఫిబ్రవరి 28: ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో రజక కుటుంబంపై దాడి చేసి, ఒక పాప మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలి అని కూటికేల ఆనంద్ రావు, సిఐటియు మండల కన్వీనర్ పేర్కొన్నారు. 18-2-26 తేదీన శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక కుటుంబం దర్శనానికి గుడిలోకి ప్రవేశించగా, గ్రామ సర్పంచ్, అగ్రకుల దారులు దుర్భాషలాడుతూ, పాపను ఘాతుకరంగా తన్ని చంపారని ఆయన పేర్కొన్నారు. ఆరాధకులకు దారుణమైన ఈ ఘటనలో అగ్రకుల పెత్తందారులకు అధికారులు సహకరిస్తున్నారని, రాష్ట్రంలో బలహీన వర్గాలపై దాడులు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కేసులు నమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోసిరాం బాలు కూడా పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపరచాలి




గంట నాగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ఖానాపూర్ మార్చ్ 1( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలోని తాపీ మేస్త్రీల సంఘ భవనంలో సంఘం అధ్యక్షులు కడకుంట్ల నరసింహులు అధ్యక్షతన భవన నిర్మాణ కార్మిక సంఘం ఖానాపూర్ మండల జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గంట నాగయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తు కోసం గతంలో ఏర్పాటుచేసిన సంక్షేమ చట్టం,సెస్ చట్టం లను నాలుగు లేబర్ కోడ్ లలో చేర్చి అనేక కొర్రీలు విధిస్తూ క్రమంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఎత్తి వేసే కుట్రకు పాల్పడుతుంటే, మరోపక్క కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ బోర్డును ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పుతూ భవన నిర్మాణ కార్మికులను విస్మరిస్తున్నారని, ఇవి కార్మిక వర్గ వ్యతిరేక ప్రభుత్వాలని అన్నారు. సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను అక్రమంగా ఇతర పథకాలకు తరలిస్తూ దుబారా ఖర్చులకు పాల్పడుతున్నారని, కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని కోరుతుంటే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మ్యారేజ్, మెటర్నరీ పథకాల కు లక్ష రూపాయల వరకు పెంచాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 6వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ బోర్డును కాపాడాలని డిమాండ్ చేశారు. ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం హరిత లు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను రూపొందించి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును, యాజమాన్యాలతో బేర సారాలను నిరాకరించడం రాజ్యాంగ విలువలకు విరుద్ధం అని అన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం రోజుకి 10 నుండి 12 గంటలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం కార్మిక వర్గంపై పని భారంతో పాటు వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి చిలుకూరి ఇస్తారి మాట్లాడుతూ మన కార్మికుల కోసం ప్రభుత్వంపై మన హక్కులు సాధించేంతవరకు మనందరం కలిసికట్టుగా ఉండి పోరాటం చేసి మన హక్కులను సాధించుకుందాం. జే.రాజు సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అమెరికాతో ఫ్రీ డీల్ పేరుతో భారత దేశ వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులను ఎక్కువ పన్నులు వేసే విధంగా డీల్ కుదిరిచి నాశనం చేస్తున్నాడని దేశ సంపదను కార్పొరేట్లకు అప్పచెపుతున్నాడని వ్యవసాయ రంగంలో కార్పొరేట్ల పెత్తనం కోసం రైతు చట్టాలను మారుస్తున్నాడని విమర్శించారు. ఈ సమావేశంలో బిసంఘం మండల కార్యదర్శి చిలుకూరి ఇస్తారి, సురపాక రాజన్న బోదాసు చిన్న నరసయ్య పోశెట్టి కోమటిపల్లిభీమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న డివిజన్ నాయకులు ఆడేపు గణేష్ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఉపాలి తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు విలేకరుల అరెస్టు

**-బాధితున్ని బెదిరించి రెండు లక్షల వసూలు.**

**-బాధితుని పరువు తీస్తానని, వార్తాపత్రికల్లో అబద్ధాలు ప్రచురిస్తామని బెదిరింపు.**

**-బోథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**

**-భయంతో ఇన్ని రోజులు బయటకు రాలేదని, ఇప్పుడు పోలీసులపై నమ్మకంతో ఫిర్యాదు చేశానని వెల్లడించిన ఫిర్యాదుదారుడు.**

**-బోథ్ సిఐ డి గురుస్వామి**

**బోథ్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి):** నిందితుల వివరాలు A1) భీమ ప్రవీణ్ (42) o/శీ నారాయణ, కనుగుట్ట, బోథ్. A2) గడ్డం అజయ్ కుమార్ (35) o/శీ నర్సారెడ్డి, తేజాపూర్, నేరడిగొండ. A3) బూస రాము ఏ అంజన రాము (48), o/శీ నరసయ్య, బోథ్. A4) మంచికుంట సతీష్ (32) o/శీ లక్ష్మణ్, బోథ్. A5) బద్దం దినేష్ రెడ్డి (32) o/ సురేందర్ రెడ్డి, ధన్నూర్ బి, బోథ్. బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు విలేకరులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు బోథ్ సీఐ డి గురుస్వామి తెలిపారు.

**వివరాలలో**

2023 సంవత్సరంలో ఫిర్యాదు దారు ధన్నూర్ బి గ్రామ నివాసి బైరి వెంకటస్వామి తెలిపిన వివరాల ప్రకారం, కొందరు పత్రికా విలేకరులు తనను బెదిరించి తన వద్ద దౌర్జన్యంగా రెండు లక్షల రూపాయలను అడిగారని, ఎందుకు అని ప్రశ్నించడంతో, ఒకవేళ డబ్బులు ఇవ్వనట్లయితే, బాధితునికి ఒక మహిళతో అక్రమ సంబంధం ఉందంటూ దినపత్రికల్లో ప్రచురిస్తామని, దానితో నీ పరువు పోయి ఆత్మహత్య చేసుకుంటావని, నీ ప్రాణం తీసుకునేలా చేస్తామని బెదిరించడం జరిగిందని తెలిపారు. అంతటి భయం కలిగించడంతో నిందితులకు బాధితుడు రెండు లక్షల రూపాయలను 25-07-2023 రోజున ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిందితులపై ఇతరుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు అయిన కారణంగా ధైర్యంగా పోలీసు వ్యవస్థ పై నమ్మకంతో ఇప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని బాధితుడు పేర్కొన్నారు. ఈ ఘటనపై బోథ్ పోలీస్ స్టేషన్ నందు ఈరోజు ఐదుగురు పత్రిక విలేకరుల పై బోథ్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై వి పురుషోత్తం ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, జిల్లా పోలీసు వ్యవస్థ కఠినంగా వ్యవహరిస్తూ అక్రమార్కులను అణచివేస్తుందని, ప్రజలను హింసించి, పీడించే వారిపై బాధితులు నిర్భయంగా పోలీసు యంత్రాంగానికి సంప్రదించవచ్చని, పోలీసులు అన్ని సమస్యలకు అండగా ఉంటూ బాధితుల సమస్యలపై పరిష్కారాలను చూపిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి పురుషోత్తం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**మున్సిపల్ చైర్మన్ బండారి అనూష**

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 1, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆదిలా బాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ బండారి అనూష సతీశ్ అన్నా రు. ఆదివారం ఆదిలాబాద్ లోని తెలంగాణ ప్రభుత్వ వి శ్రాంత ఉద్యోగుల సంఘం ఆ ధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇటీవల మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికైన ఆమెను శాలువాతో సత్కరించారు. అనంతరం సంఘం సమస్యలపై చర్చించి వాటి పరిష్కారాన్ని తీసుకోవా ల్సిన చర్యలపై హామీ ఇచ్చా రు.

# ఆలయ అభివృద్ధికి కృషి



**బోథ్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కన్గుట్ట గ్రామంలోని శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో ఆలయ అభివృద్ధి, భక్తులకు మరింత సౌకర్యాల కల్పనపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 1, (ప్రజా జ్యోతి):** పదవ తరగతి పరీక్షలను పక డ్బందీ గా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నా రు. శనివారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో పదవ తర గతి పరీక్షల నిర్వహణ, ఏర్పా ట్లపై అధికారులతో సమీక్షా స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మార్చి 14 నుం డి ఏప్రిల్ 15 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యా హ్నం 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. జిల్లాలో మొ త్తం 10,928 మంది విద్యార్థు లు పరీక్షలకు హాజరు కానుం డగా, ఇందుకోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల విధులకు సంబంధించి 52 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 52 మం ది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 13 మంది సి-కస్టోడియన్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ ద్వారా 144 సెక్షన్ అమ లు చేస్తూ గట్టి బందోబస్తు ఏ ర్పాటు చేయాలని, అలాగే స మీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివే యాలని ఆదేశించారు. పరీక్షా పత్రాల రవాణాకు, ఫ్లయింగ్ స్క్వాడ్ల కోసం తగిన వాహనాలను సిద్ధం చేయాలని, రవా ణా శాఖా అధికారులను ఆదే



శించారు. వేసవి తీవ్రతను దృ ష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది క లగకుండా అన్ని పరీక్షా కేంద్రా లలో తాగునీటి సౌకర్యం క ల్పించాలని, ప్రతి కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబా టులో ఉంచాలని వైద్య ఆరో గ్య శాఖను ఆదేశించారు. పరీ క్షల సమయంలో నిరంతర వి ద్యుత్ సరఫరా ఉండేలా చూ డాలని ట్రాన్స్ కో అధికారుల కు సూచించారు. విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రా లకు సకాలంలో చేరుకునేలా బస్సు వేళలను సర్దుబాటు చేయాలని ఆర్టీసీ అధికారుల ను ఆదేశించారు. ఈ సమా వేశంలో స్థానిక సంస్థల అదన పు కలెక్టర్, ఇంచార్జి జిల్లా వి ద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఆర్టీసీ, వైద్య, విద్యుత్, పోలీ స్, రవాణా, ఇతర శాఖల అ ధికారులు, సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

# విధుల పట్ల అంకితభావం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఘనంగా అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి పదవీ విరమణ వే డుక**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 1, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ సర్వీసులో సుదీర్ఘ కాలం పాటు నిబద్ధతతో పని చేసి, ప్రజలకు సేవ లందించ డం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నా రు. శనివారం సాయంత్రం స్థా నిక పెన్ గంగా భవన్‌లో అద నపు కలెక్టర్ (రెవెన్యూ) శ్యా మలాదేవి పదవీ విరమణ సం దర్భంగా ఏర్పాటు చేసిన 'ఆత్మీయ సన్మాన' కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్యామ లాదేవి తన పదవీ కాలంలో రెవెన్యూ విభాగంలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారని కొనియాడా రు. ముఖ్యంగా భూ సంబంధి త సమస్యల పరిష్కారంలో ఆ మె చూపిన చొరవ, తోటి ఉ ద్యోగులతో ఆమెకు ఉన్న స మన్వయం ఆదర్శనీయమని అన్నారు. పదవీ విరమణ అ నేది కేవలం విధులకు మాత్ర మేనని, సమాజ సేవలో ఆమె అనుభవం ఎంతో అవసరమ ని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఇతర అధికారు లు శ్యామలాదేవిని శాలువాలతో సత్కరించి,



జ్ఞాపికను అందజేశారు. పూలమాలలతో ఘనంగా గౌరవించారు. సన్మాన గ్రహీత శ్యామలాదేవి మా ట్లాడుతూ, తన సుదీర్ఘ ప్రయాణంలో సహకరించిన ఉన్నతా ధికా రులకు, సిబ్బందికి ధన్య వాదాలు తెలిపారు. విధి నిర్వ హణలో సంతృప్తినిచ్చిన సందర్భాలను గుర్తు చేసుకుంటూ ఆమె కొంత భావోద్వేగానికిలో నయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, క లెక్టరేట్ పరిపాలనాధికారి వ ర్ణ, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది.

# రోడ్డుపైనే దుకాణాలు, మురికి నీరు

**అడెల్లి పోచమ్మ భక్తుల ఘోష ఆలయ సిబ్బంది, పాలకులు పట్టించుకోరా**

**సారంగాపూర్, మర్చి 1,ప్రజా జ్యోతి:** ప్రతి ఆదివారం వేల సంఖ్యలో శ్రీ అడెల్లి మహా పోచమ్మ ఆలయానికి తరలివచ్చే భక్తులు ఇటు దుకాణాలతో, అటు మురికి నీరుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని ఆలయ ముఖద్వారం ఇరుకుగా ఉండటంతో పాటు దుకాణదారులు రోడ్డుపైనే కొబ్బరికాయలు తదితర పూజా సామాగ్రి విక్రయిస్తూ వచ్చి పోయే ప్రయాణికులకు, భక్తులకు ఆటంకం కలుగుతుండగా ఆలయ సమీపంలోని కోనేరు వద్ద గత కొంతకాలంగా రోడ్డుపైనే మురికి నీరు పారుతున్నా ఇటు అధికారులు గానీ అటు పాలక మండలి గాని ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఆదివారం 50 నుండి లక్ష వరకు భక్తులు తరలివచ్చి అమ్మవారి సన్నిధిలో ని పవిత్ర కోనేటి నీటి ద్వారా పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. ఆలయానికి వచ్చే ప్రధాన రహదారిపై ఉన్నటువంటి కల్వర్టు ను మూసివేయడంతో ఈ సమస్య తలెత్తుతోంది,గతంలోనూ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇంతవరకు చర్యలు లేకపోవడం పై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు భక్తులు. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ దుకాణదారుల నుండి, ఇటు మురికి నీరు నుండి విముక్తి కలిగించాలని భక్తులు కోరుతున్నారు.





# వినాయక ఇండ్రస్ట్రీస్ ప్రారంభో త్సవం

**పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రె డ్డి**

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 1 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సమీ పంలోని చాంద సమీపంలో నూతనంగా ఏర్పాటైన వినా యక ఇండస్ట్రీస్ ను ఘణంగా ప్రారంభోత్సవం నిర్వహించా రు. ఈ కార్యక్ర మంలో తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి వచ్చిన శ్రీకాంత్ రెడ్డి ని ఇండస్ట్రీస్ ని ర్వాహకులు సి.ఎన్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అ నంతరం శ్రీకాంత్ రెడ్డి ఇంటి నిర్మాణం సీలింగ్ లో ఉపయో గించే ఛానెల్స్ తయారీ మెషి న్ ను ప్రారంభించారు. ఈ సం దర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ ఆదిలాబాద్ చుట్టు పక్కల దాదాపు 200 కిలో మీ టర్లలో ఎక్కడా లేని ఈ పరిశ్ర మ ఆదిలాబాద్ లో ప్రారంభం కావడం శుభపరిణామమని, ఈ సందర్భంగా ఇండస్ట్రీస్ యజమాన్యానికి అభినందన లు తెలిపారు. నూతన పరిశ్ర మల ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. తెలం గాణ ప్రజా ప్రభుత్వం చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏ ర్పాటును ప్రోత్సహిస్తూ వారికీ ఎన్నో రాయితీలు కల్పిస్తోం దని గుర్తుచేశారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల సర్పంచ్ దర్మ పురి చంద్రశేఖర్, ఉప సర్పం చ్ స్వప్నా అడెల్లు, మాజీ వై స్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి , ఆలిమ్ తదితరులు ఉన్నారు.

# "సీఎం కప్ 2026 పోటీల్లో ఆర్జీయూకేటీ బాసర విద్యార్థుల అద్భుత ప్రదర్శన."

**బాసర, మార్చ్ 1 (ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 2వ ఎడిషన్ సీఎం కప్ 2026 క్రీడా పోటీల్లో ఆర్జీయూకేటీ బాసర విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను చాటి మెడల్స్ సాధించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ తాము మేటి అని నిరూపిస్తూ యూనివర్సిటీ పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు. కుమారి హన్సిక ( ఇ.2): ఖమ్మంలో జరిగిన ఆర్చరీ (విలువిద్య) విభాగంలో (అండర్19 కేటగిరీ) అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. ఈమె బంగారు పతకం సాధించి విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచారు. కుమారి జాహ్నవి (పి1): హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగిన వెయిట్ లిఫ్టింగ పోటీల్లో (అండర్19 కేటగిరీ )ప్రతిభ చాటి తృతీయ స్థానం దక్కించుకున్నారు. ఈమెకు కాంస్య పతకం లభించింది. వివిధ క్రీడల్లో రాణించి పతకాలు సాధించిన విద్యార్థులను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓఎస్డి ప్రొఫెసర్ ఈ. మురళి దర్శన్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఫ్యాకల్టీ ఇన్చార్జ్ ఎం. రామకృష్ణ, అసోసియేట్ డీన్ డా.ఎస్ విటల్, బి. ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు రామరాజు, సాయి, పిడి శ్యాం బాబు, రవి కిరణ్, వసంత, స్వప్న మరియు ఇతర విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్జీయూకేటీ - మ్యాట్‌విజ్ ఇంజన్యుటీ మధ్య అవగాహన ఒప్పందం



**బాసర, మార్చ్ 1 (ప్రజా జ్యోతి):** బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) మెటలర్జీ ఇంజనీరింగ్ విభాగం, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మ్యాట్‌విజ్ ఇంజన్యుటీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది. వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎ. గోవర్ధన్ సమక్షంలో ఆదివార ఈ కార్యక్రమం నిర్వహించారు.

**ఒప్పంద పత్రాలపై సంతకాలు**

ఈ భాగస్వామ్య పత్రాలపై విశ్వవిద్యాలయ ఓయస్డి, పరిపాలన అధికారి ఆచార్య ఇ. మురళీధర్, మ్యాట్‌విజ్ ఇంజన్యుటి సహ వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యనిర్వహణ అధికారి జె. విష్ణుజిత్ రాథోడ్ సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు. మెటలర్జీ, మెటీరియల్స్ ఇంజనీరింగ్ రంగాలలో పరిశోధనలు ముమ్మరం చేయడం, నూతన సాంకేతిక ఆవిష్కరణలకు ఊతమివ్వడం ఈ ఒప్పంద ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థులకు క్షేత్రస్థాయిలో నైపుణ్య శిక్షణ కల్పించడంలో ఇరు సంస్థలు సమన్వయంతో పనిచేస్తాయి.

**మెటలర్జీ విభాగం ప్రత్యేకతలు - విభాగాధిపతి వివరణ**

మెటలర్జీ విభాగాధిపతి కిరణ్ కుమార్ అత్యం ఈ సందర్భంగా కీలక అంశాలను వెల్లడించారు దేశంలో అతి కొద్ది సంస్థల్లో మాత్రమే ఉన్న మెటలర్జీ విభాగం ఇక్కడ ఉండటం గర్వకారణం.నూటికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలతో పాటు 'మేక్ ఇన్ ఇండియా' పథకం ద్వారా విద్యార్థులకు అపారమైన అవకాశాలు లభిస్తున్నాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు కృత్రిమ మేధలో ప్రత్యేక శిక్షణ అందించి వారిని నిపుణులుగా తీర్చిదిద్దుతాం. అసోసియేట్ డీన్లు డాక్టర్ ఎస్. విఠల్, శీలం శేఖర్, డాక్టర్ కె. మహేశ్, వివిధ విభాగాధిపతులు విద్యార్థులు మ్యాట్‌విజ్ ఇంజన్యుటి తరపున సహ వ్యవస్థాపకుడు ఎం. వీరేశ్, ఉత్పత్తి అభివృద్ధి విభాగం అధిపతి ఎస్. రామ్ కిషన్ హాజరయ్యారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**బాసర మార్చ్ 1 (ప్రజా జ్యోతి):** ముధోల్ లోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో 1983- 84 సంవత్సరం బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు గత 2018 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరము ఆనవాయితీగా వారు సమ్మేళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగానే ఆదివారం బాసర లో గల అఖిలభారత భక్త మార్కండేయ పద్మశాలీయ నిత్యాన్న దాన సత్రం పద్మశాలి సంఘ భవనంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు గుజ్జేటి వెంకట నరసయ్య, ఆర్ సదానంద చారి, నీలిమ తదితరులు తెలిపారు. ఎంతో సుదూర ప్రాంతాల నుండి వారంతా విచ్చేసి ఒకరినొకరు కలివిడిగా మాట్లాడుకుని యోగక్షేమాలు తెలుసుకొని వారిలో వారికి అవసరం ఉన్న తగిన సహాయ సహకారాలు అందిస్తూ గత 9 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఈ విధముగా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు





# కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్విరామంగా కొనసాగుతున్న నిత్యాన్నదానం



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 1, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి పేద రైతు కుటుంబం లో పుట్టి స్వయం కృషితో ఎదిగా రు. పేదల కడుపు నింపాలన్న తన పెద్ద మనస్సుతో గత మూడేళ్ల కిందట చేపట్టిన ని త్యాన్నదాన కార్యక్రమం నిర్వి రామంగా కొన సాగుతోంది. అమెరికా నుండి ఆదిలాబాద్ కు వచ్చిన తర్వాత కేఎస్ఆర్ ఫౌండేషన్ ను స్థాపించి దాని ద్వారా అనేక సేవా కార్యక్రమా లు కొనసాగిస్తున్నారు. పట్ట ణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసే వా భవన్ లో ప్రతిరోజూ ఎం తో మంది ఆకలి తీర్చుతూ ని త్యాన్నదాతగా ప్రశంసలు అం దుకుంటున్నారు. అన్ని దానా ల్లో కెల్లా ఆకలి తీర్చే అన్నదా నం గొప్పదన్న ఆలోచనతో ఇంత మంచి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నిత్యా న్నదాన క్షేత్రానికి ప్రతీ రోజు ప రిసర ప్రాంతాల నుండి వంద ల సంఖ్యలో వచ్చి భోజనం చే స్తున్నారు. ఒక మంచి ఆలోచ నతో ఇలాంటి కార్యక్రమం ని ర్వహించడం అభినందనీయ మని కంది శ్రీనివాస రెడ్డి ని జి ల్లా ప్రజలు నిండు మనస్సుతో అభినందిస్తున్నారు.

# అధికారులను బురిడీ కొట్టించిన ఇసుక మాఫియా

**బాసర, మార్చ్ 1 (ప్రజా జ్యోతి) :** బాసర మండల కేంద్రంలో ఆదివారం మహారాష్ట్ర నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక వాహనాలు రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు పోలీస్ స్టేషన్ తరలించే క్రమంలో ఇసుక వాహన డ్రైవర్లు అధికారులను బురిడీ కొట్టించి నాయగావ్ రోడ్డు మార్గంలో రోడ్డుపై ఇసుక డంపు చేసి డ్రైవర్లు పరారయ్యారు దీంతో రోడ్డుపైనే ఇసుక కుప్పలు ఉండడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి రోడ్డును దాటే క్రమంలో కొంతమంది వాహనాలు ముళ్ళ కంపలో వెళ్లిపోయాయి దీంతో ప్రయాణికులు నానా అవస్థలు పడాల్సి వచ్చింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.



# నిర్మల్ మున్సిపాలిటీలో ఇష్టారాజ్యం

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 1, (ప్రజా జ్యోతి):** నిర్మల్ బల్దియాలో ఇటీవల కా లంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటు న్నాయనే ఆరోపణలు గుప్పు మంటున్నాయి. భూ కబ్జాలు రోడ్ల అక్రమాలు తదితర అక్ర మాలు ఎన్నో జరిగాయి. వాటి ని పట్టించు కునేనాథుడే కరు వయ్యాడు. కొత్త పాలకవర్గం పై స్థానిక ప్రజలు ఎన్నో ఆశ లు పెట్టుకున్నారు. నిర్మల్ ము న్సిపాలిటీ లో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెడుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నా రు. దీర్ఘ కాలంగా బల్దియాల కు పాలక వర్గాలు లేకపోవడం వల్ల ఇంత కాలం సిబ్బంది ఆ డిందే ఆట పాడిందే పాటగా మారింది. పెద్ద ఎత్తున అవినీ తి అక్రమాలకు పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవ హరించా రు. అధికారుల అండతోనే పెద్ద ఎత్తున ప్రభుత్వ భూము లు మునిసి పాలిటీకి చెందిన భూములు ఆక్రమన కు గుర య్యాయని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అం తేకాకుండా మున్సి పాలిటీకి చెల్లించాల్సిన రాయల్టీ లను అనేకమంది అక్ర మార్కులు ఎగ్గొడుతున్నట్లు తెలుస్తోంది. అధికారుల అండదండల తో అనేకమంది బడ వ్యాపారులు గృహ నిర్మాణాల పేరిట అను మతులు తీసుకొని పెద్ద ఎత్తు న వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉ న్నాయి. వీటిపై స్వయానా ఫి ర్యాదులు అందినా కూడా ఏ మాత్రం పట్టించు కోవడం లే దనే ఆరోపణలు గుప్పుమం టు న్నాయి. ఇటీవల నిర్మల్ పట్టణంలోని ద్యాగవాడ కాల నీలో ఓ వ్యాపారి గృహ నిర్మా ణం పేరుతో మున్సిపాలిటీ నుంచి అనుమతులు తీసు కొని అతితక్కువ రుసుము చె ల్లించి పెద్ద ఎత్తున వ్యాపార సముదాయాన్ని నిర్మిస్తున్నా రని స్వయానా ఆ కాలనీ వా సులు ఫిర్యాదులు చేసినా అ ధికారులు ఏ మాత్ర స్పందించ డం లేదని వారు ఆరో పించా రు. నిర్మల్ మున్సిపాలిటీ కా ర్యాలయంలో ఓ సీనియర్ అ ధికారి ఈ అవినీతి అక్రమాల కు చక్రంతిప్పుతున్నాడని ఆ రోపణలు ఉన్నాయి.నిర్మల్ ప ట్టణం లోని ద్యాగవాడలో ఓ భవన నిర్మాణం పై స్థానికులు అనేక సార్లు మున్సిపాలిటీకి ఫిర్యాదు చేశారు. గత పదిహే ను నెలలుగా భవన నిర్మాణం చేస్తున్నారు. అనుమతికి అ



నుగుణంగా సెట్ బ్యాక్ సైతం వదిలి పెట్టడం లేదు. ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినా కూ డా మున్సిపల్ సిబ్బంది స్పం దించడం లేదు. పైగా ఫిర్యాదు చేసిన వారిపై మీ ఇంటి డాక్యు మెంట్ సబ్మిట్ చేయండని, మీకు కూడా నోటీసులు పంపి స్తామని టిపిఎస్ ప్రత్యామ్నా యంగా బెదిరిస్తున్నారని బా ధితులు వాపోతున్నారు. ఆ భవన నిర్మాణంతో అత్యవస ర పరిస్థితుల్లో కనీసం అంబు లెన్స్ కూడా అక్కడికి రాని పరిస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయం పై ప్రజా ఫిర్యాదుల విభాగం లో నిర్మల్ మున్సిపల్ కమిష నర్ కు విచారణ జరిపించి చ ర్యలు చేపట్టాలని అప్పటి ని ర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించి నప్పటికీ ఆదేశాలను బల్దియా అధికా రులు బేఖాతరు చేస్తూ పట్టిం చుకోవడం లేదు. ఒక ఐఏఎస్ అధికారి ఆదేశాలను పాటించ కుండా బిజీగా ఉన్నామని స మాధానాలు చెప్పుకుంటూ దాట వేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఈ మున్సిపాలిటీలో జరుగు తున్న అవినీతి అక్రమాలపై కొత్త పాలకవర్గం దృష్టి సారిం చి అవినీతి అధికారుల భర తం పట్టాలని స్థానికులు కోరు తున్నారు.

# పుష్కరాలకు అత్యంత పవిత్రమైన ఉత్తర వాహిని

**ఖానాపూర్ మార్చ్ 1( ప్రజా జ్యోతి ):** ప్రజా ప్రభుత్వం వచ్చే ఏడాది పుష్కరాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రం తో పాటు నిర్మల్ జిల్లాలో సైతం దేవాదాయ శాఖ జిల్లా కలెక్టర్ల ప్రజా ప్రతినిధుల అధికారుల ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఆయా గోదావరి నదులకు సౌకర్యాలను ఏర్పాటు చేసే దిశలో నిమగ్నమై ఉన్నారు అయితే నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ పట్టణ శ్రీ రామ్ నగర్ లో గల అత్యంత పవిత్ర ఉత్తర వాహిని గౌతమి గోదావరి ప్రవహిస్తూ ఉంది గత ప్రభుత్వాల్లో రెండుసార్లు జరిగిన పుష్కరాల్లో నామమాత్రంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి పుణ్య స్థానాలు ఆచరించే భక్తులకు ఇబ్బందులు కలగజేసారన్న విమర్శ ఉంది. భారతదేశంలోని ఖానాపూర్, చెన్నూరు నియోజకవర్గాలకు చెందిన గోదావరి నదులు ఉత్తర వాహిని గా ప్రవహించడం వల్ల ఈ ప్రాంతాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు నిజామాబాద్ కరీంనగర్ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల వాళ్లు సైతం వచ్చి వేలాది సంఖ్యలో 12 రోజులపాటు పుష్కరాల్లో పుణ్యస్నానం ఆచరిస్తారు అయితే వచ్చే సంవత్సరం జరిగే పుష్కరాల్లో ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఇప్పటినుండే ఖానాపూర్ గోదావరి నదికి కొత్త పుష్కర ఘాట్లను వస్త్రాలు మార్చుకునే గదులు టాయిలెట్లు షవర్ బాత్ ఏర్పాటు చేయాలని, భక్తులకు రాకపోకలకు అంతరాయం కలిగించే పట్టణం నుండి శ్రీరామ్ నగర్ మిదుగా గోదావరి నది వరకు సుమారు కిలోమీటర్ సిసి రోడ్ తో పాటు గోదావరి నది నుండి గతంలో నిర్మించిన పుష్కర ఘాట్ వరకు దెబ్బతిన్న రోడ్లు పునరుద్ధరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు అలాగే గోదావరి నదిలో చెత్త చదరంతో పాటు ఏపుగా పెరిగిన మధ్యలో చెట్లు కొరకలు మద్దులు పూర్తిస్థాయిలో శుభ్రం చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి అలాగే ఇక్కడ నిర్మించిన వైకుంఠధామం ప్రక్కనగల బాత్రూంలు విశ్రాంత రూములు పూర్తిస్థాయిలో గతంలో అకాల వర్షాలకు పై కప్పులు పూర్తిగా లేచిపోయి కూలిపోయి వెక్కిరిస్తున్నాయి గోదావరి నదిని ఆనుకొని శిథిలమైన పోచమ్మ ఆలయంతోపాటు గత 40 సంవత్సరాల క్రితం భక్తుడు నిర్మించి ప్రతిష్టింపజేసిన శ్రీ పాండురంగ విఠలేశ్వరాలయం కట్టడంలో పగుళ్లు గర్భగుడిలో పగుళ్లతో పాటు ధ్వజస్తంభం పూర్తిగా శిథిలమైపోయిన ఇటు స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోగా గుళ్లో పూజలు నిర్వహిస్తున్నఈ ఆలయం తొపాటు గంగపుత్రులు నిర్మించుకున్న గంగ గౌరీ ఈశ్వరఆలయాన్ని దేవాదాయ శాఖ నిర్లక్ష్యానికి గురిచేసి పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చర్యలు తీసుకోవాలి**

రాబోయే రోజుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గోదావరి పుష్కరాలు సందర్భంగా ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలో గల ఏకైక ఉత్తరవాహిని గోదావరి నదిని స్థానిక ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ప్రత్యక్షంగా గోదావరి పరివాహక ప్రాంతాలని సందర్శించి పుష్కరాలకు వసతులు కల్పించడంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ఇటీవల పుష్కరాలకు సంబంధించిన అధికారులు హైదరాబాద్ ప్రాంతం నుంచి ఈ గోదావరిని సందర్శించి వెళ్లినట్లు తెలిసింది అయితే ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు ఏం చేయనున్నారో తెలియాల్సి ఉంది నిర్మల్ జిల్లా కలెక్టర్ ఎస్పీ తో పాటు ఇతర ఉన్నతాధికారులతో పుష్కరాలపై సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ ఖానాపూర్ గోదావరి పుష్కర ఘాట్ పై ఎలాంటి ప్రస్తావన రాకపోవడంపై ఖానాపూర్ ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారు



# 3న హోలీ పండుగ జరుపుకోవాలి

# వైదిక బ్రాహ్మణ గ్రామ కమిటీల నిర్ణయం

**ఖానాపూర్ మార్చ్ 1( ప్రజా జ్యోతి ):** హోలీ పండగ (రంగుల) మార్చ్ 3మంగళవారం మధ్యాహ్నం 1గంట వరకు జరుపుకోవాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ వైదిక బ్రాహ్మణ హిందు ఉత్సవ, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం నిర్ణయం జరిగింది ఈ మేర కు స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయ దేవాలయంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నిమ్మగడ్డ సందీప్ శర్మ హిందు ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు అధ్యక్షులు మంత్రరాజం సురేష్ ఖానాపూర్, తిమ్మాపూర్, వీడీసీల అధ్యక్షులు బిసి రాజన్న సతీష్ రావు దేశ్పాండేలా ఆధ్వర్యంలో నిర్ణయించారు 2 తేదీ సోమవారం కామ దహనం 3 మంగళవారం చంద్రగ్రహణం ఉన్నందున 1వరకు హోలీ ముగించుకోవాలని తెలిపారు సమస్త హిందువులంతా ఈ విషయాన్ని గమనించి మసులుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి కార్యదర్శి శెట్టి శ్యామోహన్రావు ఉపాధ్యక్షులు బిసి రమేష్ లక్ష్మి వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న ప్రచార కార్యదర్శి చింతామణిశ్రీనివాస్ కృష్ణ స్వామి తో పాటు కావలి సంతోష్ తుమ్మనపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

